# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

17 వ వసంతంలోకి




మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


శుక్రవారం 19 జనవరి 2024


## దుబ్బాక మండల పరిధిలోని గ్రామాలలో పలు నూతన భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

### కాల్వల ద్వారా సాగు నీరు అందించేందుకు కృషి చేస్తా




వివరాలు 5లో


## ప్రతీ హిందువు ఇంటిపై కాషాయ జెండాను ఎగరేయాలి

– బీజేపీ రాష్ట్ర నాయకులు పులిమామిడీ రాజు




వివరాలు 5లో


# గజ్వేల్‌లో కెసిఆర్‌ని ఓడించేందుకు...

# రెండు జాతీయ పార్టీలు పని చేశాయి

- కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేశారు
- అయినా కూడా ఎంతో అద్భుతంగా పని చేసి కెసిఆర్ గెలుపు కోసం కృషి చేశారు
- మా బిఆర్ఎస్ కుటుంబ సభ్యులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా
- గజ్వేల్ ప్రజలందరికీ కేసీఆర్, బిఆర్ఎస్ పార్టీ తరుపున ధన్యవాదాలు
- గజ్వేల్ ప్రజల కోసం నా తలుపులు 24 గంటల పాటు తెరిచే ఉంటాయి
- ఎవరికి ఏ కష్టం వచ్చినా ఎప్పుడైనా నా వద్దకు రావచ్చు
- కంటికి రెప్పలాగా మిమ్మల్ని కాపాడుకుంటాను
- ఎక్కడ అన్యాయం జరిగినా ఫోన్ చేయండి
- నేనే మీ వద్దకు వస్తాను భుజం కలిపి పోరాటం చేస్తాను
- మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు



గజ్వేల్ ప్రతినిధి, మేజర్ న్యూస్; గజ్వేల్ లో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ని ఓడించేందుకు రెండు జాతీయ పార్టీలు పని చేశాయని, కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేశారని ఆరోపించారు మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు. గురువారం గజ్వేల్ పట్టణ సమీపంలోని ఒక ప్రయివేటు ఫంక్షన్ హాల్లో నిర్వహించిన గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కృతజ్ఞత సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ గజ్వేల్ లో కేసీఆర్ ని ఓడించేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసినా కూడా ఎంతో అద్భుతంగా పని చేసి కెసిఆర్ గెలుపు కోసం కృషి చేశారన్నారు. ఇందుకు మా బి ఆర్ ఎస్ కుటుంబ సభ్యులకు శిరస్సు వంచి నమస్కారం తెలియచేస్తున్నానన్నారు. ఈ విజయం మీదని, మీ అందరి కష్టమని మీకు కృతజ్ఞతలు చెప్పేందుకు ఈ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కేసీఆర్ పై 154 నామినేషన్లు వేశారని, అనేక కుట్రలు, విత్ డ్రాల తర్వాత 47 మిగిలాయన్నారు. నాలుగు మిషన్ల ఏర్పాటు వల్ల కొందరు కన్ఫ్యూజ్ అయ్యారని, 18,750 ఓట్లు చితికిపోయాయని, మరో 2200 ఓట్లు కారును పోలిన రోడ్డు రోలర్ గుర్తుకు పడ్డాయన్నారు. ఇన్ని కుట్రలు జరిగినా కెసిఆర్ ని 45 వేల మెజారిటీతో గెలిపించారని, మూడోసారి గెలుపు అందించారని, అందుకు గజ్వేల్ ప్రజలందరికీ కేసీఆర్, బిఆర్ఎస్ పార్టీ తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. గజ్వేల్ అభివృద్ధి ఎంతో జరిగిందని, మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో కాంగ్రెస్ గజ్వేల్ పై అక్కసు వెళ్లగక్కిందని మండిపడ్డారు. కేసీఆర్ ఇక్కడ పచ్చాక తాగు, సాగు నీటి సమస్య లేదని, కేసులు తగ్గాయని, కుట్రలు తగ్గాయని, గత చరిత్రను తిరగ రాసింది బిఆర్ఎస్ అన్నారు. ఒక్కనాడు కూడా కాంగ్రెస్ నాయకులపై కేసులు పెట్టలేదని, గజ్వేల్ ను ఎలా బాగు చేయాలని నిరంతరం ఆలోచించారన్నారు. కానీ కాంగ్రెస్ వాళ్ళు వచ్చి నెల రోజులు కాలేదని, అప్పుడే బెదిరింపులకు పాల్పడుతున్నారని కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. కెసిఆర్ గజ్వేల్ ను అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తే, కాంగ్రెస్ వాళ్లు కేసులు, కుట్రలతో ముందుకు తీసుకెళుతున్నారన్నారు. కాంగ్రెస్ వాళ్లు డిసెంబర్ 9 న రుణమాఫీ చేస్తా అన్నారు, 4 వేలకు పించన్లు పెంచుతాం అన్నారు, కరెంట్ బిల్లు కట్టొద్దు అన్నారు, రైతు బంధు పెంచుతాం అన్నారు, వడ్లకు 500 బోనస్ అన్నారు, నిరుద్యోగ భృతి ఇస్తా అన్నారు, కానీ ఇప్పుడు కాంగ్రెస్ వాళ్లు చేతులు ఎత్తేస్తున్నరన్నారు. ప్రగతి భవన్ లో 250 బెడ్ రూం ఉన్నాయని అన్నారు, బంగారు బాత్ రూములు ఉన్నాయన్నారని అక్కడ ఉంటున్న భట్టి వాస్తవాలు చెప్పాలన్నారు. కేటీఆర్ దావోస్ వెళ్లి పెట్టుబడులు తెస్తే దండుగ అన్నారు, ఉత్తకుమార్ రెడ్డి అక్కడికి వెళ్ళడం వేస్ట్ అన్నారు, మరి మీ ముఖ్యమంత్రి అక్కడికి వెళ్ళారు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. బిజెపితో కోట్లాడతం అని దోస్తీ చేస్తున్నది ఎవరని, బండి సంజయ్, అరవింద్, ఈటల రాజేందర్, రఘునందన్ ను ఓడగొట్టింది బిఆర్ఎస్ పార్టీయే నన్నారు. ఈ దేశం ఆదానీ అంబానీ చేతుల్లో ఉందని, ఆదాని అవినీతి వెనుక ప్రధాని ఉన్నడని, ఈ ఇద్దరి చేతుల్లో 500 కంపెనీలు ఉన్నయని రాహుల్ గాంధీ అంటడని, సాయంత్రం రేవంత్ రెడ్డి, ఆదాని కలిసి హగ్ ఇచ్చుకుంటరని, షేక్ హ్యాండ్ ఇచ్చుకుంటరని రాహుల్ కరెక్టా లేక రేవంత్ కరెక్టా.. సమాధానం చెప్పాలన్నారు. పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వబోమంటే బిజెపిపై కాంగ్రెస్ వాళ్లు ఎందుకు కొట్లాడటం లేదని, మెడలు వంచుతామని చెప్పిన కాంగ్రెస్ వాళ్లు, బిజెపి కేంద్ర మంత్రుల మెడలో నేడు పూలదండలు వేస్తున్నారన్నారు. ఎవరు ఎవరితో కుమ్మక్కయ్యారో తెలంగాణ ప్రజలకు స్పష్టంగా అర్థమవుతున్నదన్నారు. గజ్వేల్ ప్రజల కోసం నా తలుపులు 24 గంటల పాటు తెరిచే ఉంటాయని, ఎవరికి ఏ కష్టం వచ్చినా ఎప్పుడైనా నా వద్దకు రావచ్చని, కంటికి రెప్పలాగా మిమ్మల్ని కాపాడుకుంటానన్నారు. ఎక్కడ అన్యాయం జరిగినా ఫోన్ చేయండని, నేనే మీ వద్దకు వస్తాను భుజం కలిపి పోరాటం చేస్తానని కార్యకర్తలకు భరోసా కల్పించారు. పోరాటాలు మనకు కొత్త కాదని, తెలంగాణలో నేను అరెస్టు కానీ పోలీస్ స్టేషనే లేదని, తెలంగాణ ఉద్యమంలో హైదరాబాదులో నన్ను పెట్టని పోలీస్ స్టేషన్ ఏ లేదని, పోలీస్ స్టేషన్లు కొత్త కాదని, ఉద్యమాలు కొత్త కాదని, పోరాటాలు కొత్త కాదన్నారు. ఉద్యమ సమయంలో అరెస్టై మెదక్ జైల్లో నాలుగు రోజుల పాటు ఉన్నానన్నారు. ధైర్యంగా ఉండండి, బీఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుందన్నారు. గజ్వేల్ లో కేసీఆర్ మంజూరు చేసిన పనులను ఆపడం ఇదెక్కడి పద్ధతని, మీకు చేతనైతే కెసిఆర్ చేసిన పనుల కంటే ఎక్కువ చేయండని, ఎక్కువ అభివృద్ధి చేయండన్నారు. గజ్వేల్లో కేసీఆర్ మంజూరు చేసిన పనులు ఆపితే మా గజ్వేల్ ప్రజలు తిరగబడతారని జాగ్రత్త అని హెచ్చరిస్తున్నానన్నారు. ఊళ్ళలో నాట్లు తక్కువ పడుతున్నాయని, నీళ్ళు, కరెంట్ ఇస్తరో లేదో అని అనుమానం పడుతున్నారన్నారు. పోయిన యాసంగితో పోల్చితే ఈసారి పంట సాగు తగ్గుతున్నదని, ఆ వివరాలు ప్రజల ముందు పెట్టాలన్నారు. రైతుల్లో విశ్వాసం పెంచే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, సాగు నీరు, కరెంట్, రైతు బంధు అందించాలని, సాగు పెంచాలన్నారు. కెసిఆర్ కోలుకుంటున్నారని, త్వరలోనే గజ్వేల్ క్యాంప్ ఆఫీస్ కి వస్తారని, మీ అందరితో త్వరలో సమావేశం ఏర్పాటు చేస్తారన్నారు. వచ్చే లోకల్ బాడీ ఎన్నికల్లో మీకు పూర్తిస్థాయిలో సహకారం ఉంటుందని, లోకల్ బాడీ ఎన్నికల్లో ప్రజలు మనకు అద్భుతమైన విజయమందిస్తారన్నారు. కర్ణాటకలో ఇచ్చిన హామీలను అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని, వచ్చే ఎంపీ ఎన్నికల్లో మూడు వంతుల ఎంపీ సీట్లు అక్కడ కాంగ్రెస్ ఓడిపోతుందని వార్తలు వస్తున్నాయన్నారు. ఎంపీ ఎన్నికల్లో కలిసి పని చేద్దామని, ఏడు ఎమ్మెల్యేలలో ఆరు ఎమ్మెల్యేలు మన పార్టీ వాళ్ళు ఉన్నారని అద్భుత విజయం సాధిస్తామన్నారు. నీళ్లు పల్లమెరుగు అంటే నీళ్లను మీదికి ఎక్కించి చూపించింది మన కేసీఆర్ అని కొనియాడారు. ఎండాకాలంలో మత్తళ్లు దూకేలా చేసింది కేసీఆర్ అని, మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగర్ లో నిండా నీళ్లు నింపి పెట్టింది కేసీఆర్ అని, ఆ నీళ్లను కూడా ఇచ్చేందుకు ఈ ప్రభుత్వానికి మనసు రావడం లేదన్నారు. కొండపోచమ్మ సాగర్, మల్లన్న సాగర్ కాలువల్లో నీళ్ల విడుదల చేయాలని గజ్వేల్ నుంచి ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నానన్నారు. మీకు స్థానిక నాయకులతో పాటు, కేసీఆర్, నేనూ అందుబాటులో ఉంటామని, ఎలాంటి ఆందోళన అవసరం లేదని, కలిసి ముందుకు వెళ్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, జెడ్పి చైర్మన్ వేలేటి రోజా రాధా కృష్ణ శర్మ, మాజీ ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, బీఆర్ఎస్ నేతలు చిట్టి దేవేందర్ రెడ్డి, లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జుబేర్ భాయ్, తదితరులు గజ్వేల్ నియోజకవర్గ బీ ఆర్ ఎస్ శ్రేణులు భారీగా హాజరయ్యారు.

# దివంగత నేత ఎన్టీఆర్‌కు జగదీశ్వర్ గౌడ్,బండి రమేష్‌లు ఘన నివాళి





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : టీడీపీ వ్యవస్థాపకుడు,దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా గురువారం శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్,కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ,సిర్పూర్ కగజ్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రావి శ్రీనివాస్. ఘన నివాళీలు అర్పించారు. మియపూర్ డివిజన్ పరిధిలోని మియపూర్ మెట్రో డిపో రోడ్డులోని త్రివేణి సర్కిల్ హుడా, మయూరి నగర్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళు లర్పిం చారు, అనంతరం సాయి బాబా ఆలయం వద్ద ఎన్టీఆర్ అభిమానుల ఆధ్వ ర్యం లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ముఖ్య అతిథిలుగా హాజరై ప్రారంభించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ..తెలుగు భాషకు,తెలుగు వారికి ఓ గుర్తింపు తీసుకొచ్చిన మహానాయకుడు ఎన్టీఆర్ అని,నటుడిగా ప్రస్థానం మొదలుపెట్టి టాప్ హీరోగా తెలుగు సినీ పరిశ్రమను ఏలి అనంతరం ప్రజలకోసం రాజకీయాల్లోకి వచ్చి వారి సమస్యలు తెలుసుకొని సీఎంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిపాలి ంచి ఎంతోమందికి దైవంలా నిలిచారు,ఆయన మరణించి కొన్ని సంవత్సరాలు అవుతున్నా ఇప్పటికి ఆయన్ని తలుచుకుం టున్నామంటే ఆయన సాధించిన విజయాలు,చేసిన మంచి పనులు అలాంటివి అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కూన సత్యం గౌడ్,నాగేశ్వరరావు,కావూరి ప్రసాద్,మనెపల్లి సాంబశివరావు, ఇలియస్ షరీఫ్,వీరేందర్ గౌడ్,బాప్పక యాదగిరి,కొడాలి శ్రీధర్,మయూరి నగర్ అధ్యక్షులు నారాయణ రావు,కావూరి మధు,రాజేంద్ర ప్రసాద్,కిషోర్, అమర్, స్వరూప్, తిరుపతి, గోపాల్, ప్రభాకర్,వెంకన్న,సాయి యాదవ్,రమేష్,రవి కుమార్,శివాజీ,నరేందర్ ముదిరాజ్,పూర్ణ కలపల, ప్రేమ,పరుచూరి వెంకటేశ్వర రావు,సుబ్రహ్మణ్యేశ్వర్ రావు, రాజేష్ దేవినేని,పాలడుగు ప్రసాద్,రాజేష్, వాసు,శ్రీనివాస్,హేమాద్రి నాయుడు, శివ,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయి

## ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



గాజులరామారం మేజర్ న్యూస్ : విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలకు సమ ప్రాధాన్యత నివ్వాలని, క్రీడలు శారీరక దృాఎఢత్వాన్ని పెంపొందిస్తాయని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద పేర్కొన్నారు. గురువారం 125 –గాజులరామారం డివిజన్ లో కుత్బుల్లాపూర్ ముస్లిం మేనేజ్ మెంట్ స్కూల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 3వ మౌలానా ఆజాద్ మెమోరియల్ స్పోర్ట్స్ మీట్ ను ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ పిల్లలు నిత్యం ఏదో ఒక క్రీడపై సాధన చేయడం ద్వారా శారీరకంగా, మానసికంగా దృాఎదత్వంగా తయారవుతారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, పాక్స్ డైరెక్టర్ పరిశె శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, హాజ్రత్ అలీ, మూసా ఖాన్, చిన్నా చౌదరి, వహీద్, అధ్యక్షుడు అల్తాఫ్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ ముం తాజ్ అలీ, కోశాధికారి సయ్యద్ జాహెద్ అలీ, ఎండీ. ముబాషీర్, ఎండీ. అన్వరుద్దీన్ సార్, ఎండీ బిలాల్, అలీమ్ ఖాన్, సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

# వనస్థలిపురంలో ఎన్టీఆర్‌కు ఘన నివాళులు

- విజయ్ నేత ఆధ్వర్యంలో వనస్థలి నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు ర్యాలీ
- ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన గద్దె విజయ్‌నేత
- సంక్షేమానికి మారు పేరు ఎన్టీఆర్ అన్న దేశం నాయకులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃకుల మతాలకు అతీతంగా సమ సమాజ స్థాపన కోసం కళలు గన్న మహా నాయకుడు ఎన్టీఆర్ ఆశయ సాధనకు నేటి యువత ముందుకు సాగాల్సిన అవసరం ఉందని తెలుగుదేశం పార్టీ బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షుడు గద్దె విజయ్‌నేత ఆకాంక్షించారు. తెలుగు వారి ఖ్యాతిని ప్రపంచానికి చాటిన ఎన్టీ రామారావును ఈ సమాజం ఏనాటికి మరువద న్నారు. దివంగత నేత స్వర్గీయ ఎన్టీ రామారావు వర్ధంతిని పురస్కరించుకొని గద్దె విజయ్‌నేత ఆధ్వర్యంలో గురువారం తెలుగుదేశం శ్రేణులు వనస్థలిపురం నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ చౌరస్తాలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన దేవినేని చక్రి అణగారిన వర్గాలు, బడుగుల సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి అన్ని వర్గాల ప్రజల్లో రాజకీయ చైతన్యం తీసుకువచ్చిన ఎన్టీఆర్ లాంటి మహానా యకుడు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తారని అలాంటి గొప్ప నాయకుడి ఆశయ సాధన కోసం నేటి రాజకీయ నాయకులు ముందుకు సాగాల న్నారు. అనంతరం గద్దె విజయ్‌నేత మాట్లాడుతూ సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం పరితపించిన నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీకి రాబోయే రోజుల్లో తెలంగాణలో పునర్ వైభవం వస్తుందని ఆకాంక్షించారు. సంక్షేమానికి మారుపేరైన ఎన్టీ రామారావును స్ఫూర్తిగా తీసుకొని నేటి పాలకులు బడుగుల అభ్యున్నతి కోసం ముందుకు సాగాలని గద్దె విజయ్ కోరారు. ఈ కార్యక్రమంలో కార్పెంటర్ శీను, రామక్రిష్ణ, కషబ్, ఏసు, కృష్ణారావు, నాయుడు, సత్యనారాయ ణగు ప్తా, మధు, గోపాల్, పావని తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 22 న హిందువుల కల నెరవేరుతుంది

## బిజెపి నేత డా. ఎన్. గౌతమ్ రావు



సోమాజిగూడ/మేజర్ న్యూస్: అయోధ్యలో రామమందిరం ప్రారంభం కాబోతున్న నాటికి దేశంలోని ఆలయాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇచ్చిన పిలువుకు విశేషమైన స్పందన లభిస్తుందని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు పేర్కొన్నారు. అంబర్ పేటలోని మహాకాళమ్మ దేవాలయాన్ని పరిశుభ్రం చేసిన అనంతరం గౌతమ్ రావు మాట్లాడారు. రామమందిరం కోసం ఎంతోమంది త్యాగాలు చేశారని ఆయన వివరించారు. జనవరి 22 వ తేదీన హిందువుల కల సాకారం కాబోతుందని గౌతమ్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కృష్ణయాదవ్, దత్తాత్రేయ కుమార్తె బండారు విజయ లక్ష్మి, కార్పోరేటర్లు అమృాఎత, ఉమా రమేష్ యాదవ్, అజయ్ రమేష్ యాదవ్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# 20న యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా అడ్మిషన్ డే

## - యూని ఎక్స్ పర్ట్స్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్




బంజారాహిల్స్, మేజర్‌న్యూస్ : యు ఎస్ ఏ, కెనడా దేశాలలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థిని విద్యార్థుల కోసం యూని ఎక్స్ పర్ట్స్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 20న సోమాజిగూడ లోని సంస్థ కార్యాలయంలో యు ఎస్ ఏ అడ్మిషన్ డే ను నిర్వహిస్తున్నట్లు సంస్థ ఆపరేషన్ హెడ్ ఉమా తెలిపారు. ఈ మేరకు గురువారం సోమాజిగూడ లోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ... యు ఎస్ ఏ, కెనడా, చదువుకోవాలనుకునే విద్యార్థులకు ఇది ఒక సువర్ణ అవకాశం అని అన్నారు. ఈ ఎడ్యుకేషన్ ఫెయిర్ లో పాల్గొనే విద్యార్థులు, తల్లిదండ్రులు వీసా రికట్మెంట్స్, అడ్మిషన్ రికట్మెంట్స్, స్కాలర్షిప్ ఆప్షన్స్, లాంగర్ స్టే బ్యాక్ ఆప్షన్స్, ట్రావెల్ అప్డేట్స్ తదితర అంశాలపై నేరుగా యూనివర్సిటీ ప్రతినిధులతో చర్చించి తమ సందేహాలను నివృాఎత్తి చేసుకోవచ్చని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9912328645 నెంబర్ ను సంప్రదించవలసిందిగా కోరారు.

# వనస్థలిపురం తూర్పు కాలనీల్లో సమస్యలు పరిష్కరించండి

## కార్పోరేటర్ కళ్లెంకు కాలనీల వాసుల మొర



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం తూర్పు కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించే విదంగా కృషి చేయాలని కాలనీల వాసులు కార్పోరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డికి తెలిపారు. కాలనీల్లో విద్యుత్ సిబ్బంది కొట్టేసిన చెట్ల కొమ్మలను కొట్టి ఎక్కడికక్కడ వేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, కాలనీలోని కొన్ని వీదుల్లో అడ్డగోలుగా రోడ్ల తవ్వకాల వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు. చెత్త కుప్పలు పేరుకుపోవడం, చెట్ల కొమ్మల వల్ల దోమలు పెరిగి అనారోగ్యాల బారిన పడుతున్నామని కాలనీ వాసులు మొర పెట్టుకున్నారు. కాలనీల వాసుల కోరిక మేరకు కార్పోరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి గురువారం హుడా సాయినగర్, కమలానగర్ కాలనీల్లో పర్యటించారు. స్పందించిన కార్పోరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లోని ప్రతి కాలనీలో సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, విద్యుత్ అధికారులతో మాట్లాడి చెట్ల కొమ్మలను తొలగింపచేస్తామన్నారు.

# రాత్రి 12 గంటలు దాటితే వ్యాపారులపై కేసులు పెడతాం

## అబిడ్స్ ఇన్‌స్పెక్టర్ నరసింహరాజు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : అర్ధరాత్రి దాటాక తెరచి ఉండే వ్యాపార కార్యకలాపాలపై దృాఎష్టి సారించి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తున్నామని అబిడ్స్ ఇన్స్పెక్టర్ నరసింహరాజు అన్నారు. గురువారం అబిడ్స్ పోలీస్ స్టేషన్ లో ఆయన మాట్లాడుతూ. అబిడ్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్ర 12 గంటల తరువాత కూడా వ్యాపారం చేసే హోటళ్లు, రెస్టారెంట్లు,ఛాయ్ దుకాణాలు, పాన్ షాప్ లు మూసివేయాల్సిందేనని లేనిపక్షంలో నిర్వాహకులపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరపరచడం జరుగుతుందని తెలిపారు. 2 రోజులుగా పలు హోటళ్ల యాజమాన్యా లపై కేసులు నమోదు చేశామని తెలిపారు.నేర నియంత్రణలో భాగంగానే హోటల్లు, టిఫిన్ సెంటర్లు, రెస్టారెంట్లు, పాన్ షావులు, చాయ్ దుకాణాల వద్ద అర్ధరాత్రి సమయంలో ఎక్కువగా జనాలు గుమికూడుతున్నారు. దీని వల్ల నేరాలు జరిగే అవకాశం ఉంటుంది అన్నారు. కొన్ని ప్రాంతాల్లో న్యూసెన్స్ క్రియేట్ అవుతున్న సందర్భాలు ఉన్నాయన్నారు. వీటిని కట్టడి చేసే ప్రక్రియలో భాగంగానే హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, రెస్టారెంట్లు అర్ధరాత్రి 12 తర్వాత, పాన్ షావులు. చాయ్ దుకాణాలు రాత్ర 11 గంటల తర్వాత తెరచి ఉంచడానికి వీలు లేదు అన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కేసులు నమోదు చేస్తాం అని హెచ్చరించారు. ఆర్ కె టిఫిన్ సెంటర్, రాయల్ టీమ్ సెంటర్, కృాఎపా టిఫిన్ సెంటర్, బాలాజీ జనతా రెస్టారెంట్ యజమాన్యాలపై కేసులు నమోదు చేశామన్నారు. వ్యాపారానికి సంబంధించిన ట్రేడ్ లైసెన్స్, ఫుడ్ లైసెన్స్, హోటల్ సంబంధించిన పత్రాలను పోలీస్ స్టేషన్ లో సమర్పించాలన్నారు. తదుపరి చర్యల నిమిత్తం జిహెచ్ఎంసికి లేక రాస్తామన్నారు. వీరందరిని కోర్టులో హాజరు పరుస్తామన్నారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని వ్యాపారులను హెచ్చరించారు.

## రన్ ఫర్ ఎ గర్ల్ చైల్డ్' కోసం ప్రత్యేకంగా ప్రచారాన్ని నిర్వహిస్తున్న ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్



హైదరాబాద్,మేజర్ న్యూస్ : ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్, సేవా భారతి, తెలంగాణ సహకారంతో 2024 ఫిబ్రవరి 11న గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించబోయే 'రన్ ఫర్ ఏ గర్ల్ చైల్డ్' గురించి అవగాహన కల్పించేందుకు ప్రత్యేక ప్రచారాన్ని నిర్వహిస్తోంది. 'ఆరోగ్యంగా తినండి, ఆరోగ్యంగా జీవించండి' శీర్షికన రాబోయే ఈవెంట్ కోసం రిజిస్ట్రేషన్లను ప్రోత్సహించడానికి ఈ ప్రచారం చేస్తోంది. ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ సమాజంలోని అణగారిన వర్గాల యువతుల విద్య శ్రేయస్సును ప్రోత్సహించడానికి నిర్వహించబడే వార్షిక కార్యక్రమం రన్ ఫర్ ది గర్ల్ చైల్డ్‌లో చురుకుగా పాల్గొంటుంది. 'రన్ ఫర్ ఏ గర్ల్ చైల్డ్' గురించి ప్రజలకు తెలియజేయడానికి రైస్ బ్రాన్ ఆయిల్ ఉపయోగించడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి ప్రజలకు తెలియజేయడానికి 'ఈట్ హెల్తీ లైవ్ హెల్తీ' క్యాంటర్లను ఏర్పాటు చేస్తుంది. ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్, జీఎం మార్కెటింగ్, శ్రీ చేతన్ పింపాల్ఖుటే తమ బృాఎందం, సేవా భారతి ప్రతినిధులతో కలిసి వీటికి ఫ్లాగ్ ఆఫ్ చేశారు.

# తెలుగు ప్రజల ఆరాధ్య దైవం దివంగత నందమూరి తారక రామారావు

## డిప్యూటీ మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : తెలుగు ప్రజల ఆరాధ్య దైవం దివంగత నందమూరి తారక రామారావు అని, సమాజంపై వారు చెరగని ముద్ర వేశారని, తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక దివంగత నందమూరి తారక రామారావు నిలిచారాని, ప్రపంచవ్యాప్తంగా తెలుగుకు వెలుగులద్దిన దివిటీ ఆ తెలుగు తేజం నందమూరి తారక రామారావు అని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ కొనియాడారు. గురువారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతి నగర్ అంబేద్కర్ చౌరస్తాలో విశ్వ విఖ్యాత నట సార్వభౌమ.. దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వర్ధంతి కార్యక్రమానికి డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు రవి కిరణ్, కోలన్ వీరేందర్ రెడ్డి, చిట్ల దివాకర్, విజయలక్ష్మి, సీనియర్ నాయకులు రవి కాంత్ తో కలిసి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు బొబ్బ శీను, సాంబశివ రెడ్డి, తల్లారి సాయి, దశరథ్, నాయుడు, అనిల్, జస్వంత్, నందమూరి తారక రామారావు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులు అర్పించిన టిడిపి అభిమానులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: మాజీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 28వ వర్ధంతి సందర్భంగా సీతాఫలమండి అంబేద్కర్ చౌరస్తాలో టిడిపి అభిమాని జి.వి. కృష్ణ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో జి.వి. కృష్ణ, రామారావు, ప్రసాద్ రావు, బాలకృష్ణ, ఎస్.ఆర్. విజయ్ కుమార్, జితేందర్, నాగరాజు, ప్రకాష్ అన్న, కరిక ప్రవీణ్, నాగబందు శ్రీనివాస్, రాజు, ఎస్.ఆర్. వెంకటస్వామి, ఎస్.ఆర్. సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు

## యూసుఫ్ గూడలో ఎన్టీఆర్ వర్ధంతి

### ఏబీఆర్ మోహన్ రావు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్; ప్రపంచ ప్రఖ్యాత నటసార్వభౌముడు ఎన్టీఆర్ వర్ధంతి యూసుఫ్ గూడ డివిజన్ శ్రీకృాఎష్ణ నగర్ లేబర్ అడ్డా వద్ద జుబ్లీహిల్స్ టీడీపీ సీనియర్ నాయకులు ఏబీఆర్ మోహన్ రావు ఆధ్వర్యం లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యాతిదిగా ఎన్టీఆర్ తనయుడు రామకృాఎష్ణ, టీడీపీ సీనియర్ నాయకులు బోస్, ప్రదీప్ చౌదరి, మహానంది, కృాఎష్ణ, వెంకటేశ్వర్లు, శ్రీపతి సతీష్, జగదీష్, యూసఫ్ గూడ కంటెస్టెడ్ కార్పొరేటర్ సాయి నాథ్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు ఉపేందర్ రెడ్డి, గాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి చర్యలు ప్రారంభించాము

### - సీఎన్.రెడ్డి



రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్.. నెలకొన్న మౌలిక సదుపాయాల సమస్యలు అతి త్వరలో పరిష్కారమవుతాయని రహ్మత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ సీఎన్.రెడ్డి బస్తీల ప్రజలకు హామీ ఇచ్చారు. స్థానిక నాయకుల విజ్ఞప్తుల మేరకు సంబంధిత శాఖల అధికారులతో కలిసి సీఎన్.రెడ్డి గురువారం వినాయక్‌నగర్, ఇందిరానగర్ ఫేజ్ – 2 బస్తీలలో పర్యటించి ప్రజలు ఎదుర్కుటున్న సమస్యలపై వాకబు చేశారు. త్రాగు నీరు అలాగే సివరేజ్ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కొందరు కార్పొరేటర్ దృష్టికి తీసుకవచ్చారు. ఈ సందర్భంగా సీఎన్.రెడ్డి మాట్లాడుతూ ఉన్నతధికారులతో చర్చించి ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలను వెంటనే ప్రారంభించాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ రాజేందర్, జీహెచ్ఎంసీ వర్క్స్ ఇన్స్‌పెక్టర్ వణిధర్, బస్తీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి

### ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుందిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బస్తీలు, కాలనీలలో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు నిరంతరాయంగా కృాఎషి చేస్తున్నామని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు పేర్కొన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు కాలనీలు, బస్తీలకు చెందిన ప్రజలు శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్సీ మాట్లాడుతూ సమస్యలను సంబంధిత అధికారుల దృాఎష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృాఎషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

నిజాంపేట్ మేజర్ న్యూస్ : నేడు విద్యుత్శాఖ మరమ్మతుల, నిర్వహణ పనుల్లో భాగంగా విద్యుత్ వైర్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల నరికివేత కారణంగా 11కేవీ డాక్టర్స్ కాలనీ కేబుల్ ఫీడర్ 33/11కేవీ అలీప్ ఎస్ఎస్ ఉదయం 10:00 గంటల నుండి 12:00 గంటల వరకు మున్సిపల్ కార్యాలయం, 60 అడుగుల రోడ్డు, బాప్టిస్ట్ చర్చి, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అంగన్వాడీ పాఠశాల, తిరుమల ఫర్నిచర్, జూడియో మాల్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, వినియోగదారులు సహకరించాలని ప్రగతినగర్ ఏఈ దేగా సమ్మయ్య విజ్ఞప్తి చేశారు.

# మల్లన్నసాగర్ నుండి నీటి విడుదలకు సానుకూలంగా స్పందించిన మంత్రి కొండా సురేఖ..

మూడు రోజుల్లో నీటిని విడుదల చేస్తామని హామీ...
జిల్లా ఇంఛార్జి మంత్రి కొండా సురేఖకు కృతజ్ఞతలు తెలిపిన.. కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజక వర్గ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి..

దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: సాగునీటి అవసరాల కోసం మల్లన్నసాగర్ రిజర్వాయర్ నుండి నీటిని విడుదల చేయాలని కోరగా వెంటనే స్పందించి అంగీకరించిన జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖకు దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గురువారం వరంగల్ లో మంత్రి నివాసంలో కలిసి తొగుట మండలం ఎల్లారెడ్డిపేట, బందారుపల్లి తదితర గ్రామాల్లో సాగునీటి అవసరాల కోసం మల్లన్నసాగర్ నుండి నీటిని విడుదల చేయాలని జిల్లా ఇంఛార్జి మంత్రి కొండా సురేఖని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి మూడు నాలుగు రోజుల్లో సాగునీరు విడుదలకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని, వారం రోజుల క్రితం ఎల్లారెడ్డిపేట గ్రామ రైతులు తనను కలిసి తమ పంట పొలాలకు యాసంగి లో సాగునీటి కొరత ఉందని, రాబోయే రోజుల్లో నీటి ఎద్దడి మరింత పెరిగే అవకాశం ఉంటుందని, పంటలు ఎండిపోకుండా మల్లన్న సాగర్ రిజర్వాయర్ నుండి నీటిని విడుదల చేయించి తమకు న్యాయం చేయాలని కోరారని, రైతుల సమస్యను దృష్టిలో ఉంచుకొని జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖకు విజ్ఞప్తి చేయగా మరో మూడు, నాలుగు రోజుల్లో నీటిని విడుదల చేస్తామని హామీ ఇచ్చారన్నారు. రైతుల సమస్యలకు స్పందించి నీటిని విడుదల చేస్తామని మంత్రి ప్రకటించడం పట్ల మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. దుబ్బాక ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి నియోజకవర్గ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రి ని కలిసిన వారిలో చెరుకు శ్రీనివాస్ రెడ్డి తో పాటు సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ ఉన్నారు.



# గురుకులాలలో ప్రవేశముకు చివరి తేదీ 20/01/2024

కోహెడ మేజర్ న్యూస్ :తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశమునకై మరియు ప్రతిభా కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు 2024-25 విద్యా సంవత్సరానికి ఉమ్మడి ప్రవేశ పరీక్ష ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులకు అభివృద్ధి చెందిన ఇతర వర్గాల పిల్లలతో సమానంగా నాణ్యమైన విద్యను అందిస్తూ వారిలో సహజ సిద్ధమైన నైపుణ్యాలను వెలికితీస్తూ ఆ విద్యార్థులను 21వ శతాబ్దపు సవాళ్ళను ధీటుగా ఎదురుకోవడానికి సిద్ధం చేస్తుంది. ఈ లక్ష్యంతో ఖిఅ, ఖీఖీ, ః అ మరియు జనరల్ గురుకుల పాఠశాలలను సంక్షేమ శాఖల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా నెలకొల్పింది. ఇంగ్లీష్ మీడియంలో విజయవంతంగా నడుస్తున్నవి.అప్లికేషన్ ప్రారంభ తేదీ 18-12-2023 అప్లికేషన్ చివరి తేదీ 20-01-2024 ఇన్లైన్ వెబ్సైట్ www.tswreis.ac.i??,www.tgcel.cgg.gov.in,www.tss-wreisjc.cgg.gov.in లో లాగిన్ కావాలని సూచించారు ప్రవేశ పరీక్ష తేదీ 11-02-2024 సమయం : ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు 5 వ తరగతికి ప్రతిభా కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు తేదీ 04/02/2024 న ఉదయం 10.00 నుండి 01.00 గంట వరకు ఉంటుంది. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు సూచనలు:అభ్యర్థులు తమ అర్హతలను పరిశీలించుకుని తేది. 18-12-2023 నుండి 06-01-2024 వరకు ఆన్లైన్లో రూ.100/- రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకొన వచ్చును.ఒక ఫోన్ నెంబర్ ఒక దరఖాస్తు మాత్రమే చేయవచ్చును.విద్యార్థుల ఎంపికకు పాత జిల్లా ఒక యూనిట్ గా పరిగణింపబడుతుంది.2023-2024 విద్యా సంవత్సరంలో 4వ తరగతి మరియు ప్రతిభా కళాశాలలో అడ్మిషన్ కై రూ 200/- చెల్లించవలెను. దీనికి పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.విద్యార్థులు ఈ సంవత్సరం 4వ / 10 వ తరగతి చదువుతున్నట్లుగా ధ్రువీకరణ పత్రాన్ని అనగా బోనఫైడ్ / స్టడీ సర్టిఫికెట్ను అప్లోడ్ చేయవలసి ఉంటుంది అని కే. వి. చలపతి ప్రిన్సిపల్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల, కొహెడ చెప్పారు.

# చదువుతోపాటు సైబర్ నేరాల మీద అవగాహన కలిగి ఉండాలి

## – కోహెడ ఎస్సై తిరుపతి



కోహెడ మేజర్ న్యూస్:కోహెడ మండల్ చెంచర్ చెరువుపల్లి గ్రామంలోనీ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు గురువారం రోజున యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, నిర్మూలన గురించి, మానవ అక్రమ రవాణా నిర్మూలన, గుడ్ టచ్, బాడ్ టచ్,సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించిన కోహెడ ఎస్ఐ తిరుపతి ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరు కలిసిమెలిసి ఉండాలని ఒకరికొకరు చదువులో సహాయం చేసుకుంటూ ఒక లక్ష్యం, గోల్ ఏర్పాటు చేసుకుని దాని కనుగుణంగా కష్టపడి చదువుకోవాలని అన్నారు. ఎవరు కూడా బాల్య వివాహాలు చేసుకొని భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని బాల్య వివాహాలు, మానవ అక్రమా రవాణా గురించి సమాచారం ఉంటె మాకు తెలియజేయాలని సూచించారు. సెల్ ఫోన్స్ అవసరం మేరకు ఉపయోగించాలని, ఎవరు కూడా సైబర్ నేరాలకు గురికావద్దు అని, తెలియని వ్యక్తులు నుండీ వచ్చే మెసేజ్ లకు రెస్పాండ్ కావద్దని, బ్యాంక్ అధికారులము అంటు ఎవరైన ఫోన్ చేసి అకౌంట్ వివరాలూ అడిగితే చెప్పవద్దు విద్యార్థులను ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ చేసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా షీటీమ్ నెంబర్ 87126673443 కాల్ చేయాలని సూచించారు. మహిళల రక్షణకు ఎల్లప్పుడు షీటీమ్ అండగా ఉంటుందని తెలిపారు. అపరిచిత వ్యక్తులను నమ్మవద్దని ఈ వయసులో ప్రేమ పెళ్లి అంటూ చెప్పే వారి మాటలు నమ్మవద్దని సూచించారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తెరిగి చదువుకోవాలని మనిషి జీవితాన్ని మార్చేది చదువు ఒక్కటేనని చదువు ఉంటే ఎక్కడైనా బతుకచ్చని తెలిపారు. ఇష్టపడి చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ కృష్ణవేణి, అధ్యాపకులు హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య , హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుళ్లు స్వప్న, ప్రశాంతి, కానిస్టేబుళ్లు కృష్ణ, శివకుమార్ తదితరులు పాల్గొన్నరు.

# గురుకుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

గురుకులంలో అడ్మిషన్లకు 20వ తేదీ వరకు గడువు,

తూప్రాన్: మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలం దాతర్ పల్లి శివారులో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు జూనియర్ కాలేజీలో ప్రవేశానికి ఈనెల 20వ తేదీల్లోగా దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ సద్గుణ మేరీ సూచించారు. ఐదవ తరగతి లో చేరే బాలికలకు ఫిబ్రవరి 11వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుందని అదేవిధంగా ఇంటర్లో చేరే బాలికలకు ఫిబ్రవరి 4వటేదేన ప్రవేశ పరీక్ష ఉంటుందని ఆమె ఒక ప్రకటనలో తెలిపారు, రాష్ట ప్రభుత్వం ప్రవేశ పరీక్ష నిర్వహణకు పొడిగించిన ఈ అవకాశాన్ని బాలికలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.




# తెలంగాణ రాష్ట్ర విభజన హామీలు అమలు చేయాలి



దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: దుబ్బాకలో గురువారం జరిగిన తెలంగాణ జనసమితి పార్టీ నాయకులు ఈ నెల 21వ తేదీన హైదరాబాద్ లో మోక్షగుండం విశ్వేశ్వరయ్య భవన్ లో జరిగే రాష్ట విభజన హామీల అమలు కేంద్ర ప్రభుత్వ వివక్షతపై రాష్ట్ర సదస్సు పోస్టర్స్ విడుదల చేసిన పార్టీ నాయకులు సిద్దిపేట జిల్లా యువజన అధ్యక్షులు కీసర స్వామి జిల్లా పార్టీ కోకన్వీనర్ ప్రవీణ్ ఈ సందర్భంగా యువజన అధ్యక్షుడు కిసారీ స్వామి మాట్లాడుతూ రాష్ట్ర విభజన హామీలు అమలు కోస జరిగే పోరాటానికి పెద్ద ఎత్తున ఉద్యమకారులు పార్టీ శ్రేణులు అభిమానులు హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు ఈ సందర్భంగా జిల్లా పార్టీ కో కన్వీనర్ ప్రవీణ్ మాట్లాడుతూ తక్షణమే రాష్ట్రంలో ఉన్నటువంటి కృష్ణా జలాలో తెలంగాణ కు న్యాయమైన వాటా తేల్చాలని అదేవిధంగా ఉద్యోగుల విభజనను పూర్తిచేసి తెలంగాణ ఉద్యోగులను వెనక్కి పంపాలి. పెండింగ్లో ఉన్న రాష్ట్ర స్థాయి సంస్థలను ఆస్తులను విభజించాలి. రాష్ట్రంలో హార్టికల్చర్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరిని. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీని తక్షణమే ఏర్పాటు చేయాలి అనీ అన్నారు కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి నిమ్మకు నీరెత్తినట్లుగా వివరించకుండా ఉండి తెలంగాణ రాష్ట విభజన హామీలను వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఇట్టబోయిన ఆంజనేయులు వివిధ సభ్యులు పాల్గొన్నారు.

# సింగీతం గ్రామంలో నూతన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంను ఏర్పాటు కొరకు స్థల పరిశీలన చేసిన అధికారులు నాయకులు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని సింగీతం గ్రామంలో గురువారం నాడు గౌరవ తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ అదేశాల మేరకు నూతన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం ఏర్పాటు చేస్తానని గత నెల లో సింగీతం గ్రామ పర్యటనలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు సింగీతం గ్రామంలో 157 సర్వే నెంబర్ స్థలం ను పరిశీలన చేసిన రాయికోడ్ మండల తహశీల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తహశీల్దార్ విజయ్ కుమార్, ఆర్ ఐ ప్రభాకర్, సర్వే ర్ మరియు మండల నాయకులు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజయ్య ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింహులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏ ప్రభాకర్, మాజీ ఎంపిటిసి శశికాంత్ పటేల్, యువనాయకుడు రాజు కురుమ, మైనారిటీ సీనియర్ నాయకులు మొహమ్మద్ రఫిక్ మియ,గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మూస పటేల్,హనీఫ్,సంతోష్,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక పట్ల హర్షం

– యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్ ఖాన్



గజ్వేల్ ప్రతినిధి, మేజర్ న్యూస్; కష్టపడ ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ గుర్తిస్తుంది అనుటకు ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక నిదర్శనం అని యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్ ఖాన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గజ్వేల్ లో సర్దార్ ఖాన్ మీడియాతో మాట్లాడుతూ ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూర్ వెంకట్, పిసిసి కార్యనిర్వహక అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ల ఎమ్మెల్సీ అభ్యర్థులుగా వారి పేర్లను ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. అలాగే అధిష్టానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉండగా విద్యార్థుల సమస్యలపై ప్రజా సమస్యలపై అలు పెరగని పోరాటం చేస్తున్న వారిపై అక్రమ కేసులు బనాయించిన శారీరిక భౌతిక దాడులు చేసిన భయపడకుండా విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వంపై గలం ఎత్తి ఎన్నో ఉద్యమాలు నడిపిన విద్యార్థి నాయకుడు రాష్ట్ర అధ్యక్షులు బల్మూర్ వెంకట్ ని ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడం మాలాంటి విద్యార్థి యువజన కాంగ్రెస్ లో పనిచేసిన కార్యకర్తలకు చాలా సంతోషాన్ని ఇచ్చిందన్నారు. అలాగే విద్యార్థి నాయకుడిగా యువజన కాంగ్రెస్ నాయకుడిగా ప్రస్తుతం పీసీసీ కార్యనిర్వహక అధ్యక్షుడిగా పిసిసి, గాంధీభవన్ వ్యవహారాలను చూస్తూ పూర్తిస్థాయి పార్టీకి అంకితమైన బీసీ ముద్దుబిడ్డ మహేష్ కుమార్ గౌడ్ ని ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పాటి పనిచేసే ప్రతి కార్యకర్తను గుర్తిస్తదని చెప్పకనే చెప్పిందని పార్టీ కోసం అహర్నిశలు పనిచేసే ప్రతి కార్యకర్తలకు పార్టీలో ప్రభుత్వంలో సముచిత స్థానం ఉండబోతుందని రుజువు అయిందన్నారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల బాలు, అహ్మదీపూర్ బాల గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 28వ వర్ధంతి



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి తెలుగు ప్రజల ఆశాజ్యోతి స్వర్గీయ నందమూరి తారకరామారావు 28వ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో మెదక్ పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు ఇళ్లేందుల రమేష్ మహనీయులు మాజీ ముఖ్యమంత్రి , వెండితెర ఇలవేల్పుఎన్టీఆర్ 28 వ వర్ధంతి ని పురస్కరించుకుని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం సంగారెడ్డి లో మెదక్ పార్లమెంటు టిడిపి అధ్యక్షులు ఇళ్లేందుల రమేష్ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం జిల్లా పరిషత్ ఆవరణలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి, సంగారెడ్డి చౌరస్తా వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇళ్లేందుల రమేష్ మాట్లాడుతూ తెలంగాణలో పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు చేసిన మహనీయులు ఎన్టీఆర్ అని బడుగు బలహీన వర్గాల పెన్నిధని, తెలుగుదేశం పార్టీ పెట్టిన 9 నెలల కాలంలోనే అధికారంలోకి వచ్చి బడుగు బలహీన వర్గాల కు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన వ్యక్తి అని, తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బందెన్న గౌడ్, ప్రకాష్ నాయకులు మానెయ్య గౌడ్, హనుమంత్ రెడ్డి, సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జహీరాబాద్ పట్టణంలోని రామనగర్ చౌరస్తా వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లు బండమీది శ్రీనివాస్, సురేష్, రాంచందర్, యం. ఆంజనేయులు, టి.శివన్న,చెంగల్ జైపాల్, నాగరాజ్, లక్ష్మన్, సయ్యద్ జమీర్, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# సదాశివపేట మున్సిపల్ చైర్ పర్సన్ పై అవిశ్వాస తీర్మానం.

-సొంత పార్టీలోనే కుంపటి..
-సదాశివపేట మున్సిపల్ చైర్ పర్సన్ పై అసమ్మతి సెగ..
- అపర్ణ పాటిల్ ఆధ్వర్యంలో అవిశ్వాస తీర్మానం





సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మున్సిపల్ చైర్ పర్సన్ పై అవిశ్వాస తీర్మానం పెట్టారు. సదాశివపేట మున్సిపాలిటీలో 26 మంది కౌన్సిలర్లు ఉండగా అందులో 22 మంది సభ్యులు అవిశ్వాస తీర్మానంపై సంతకాలు చేశారు. కౌన్సిలర్లతో పాటు మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు కూడా అవిశ్వాస తీర్మానం అందజేసేందుకు వచ్చారు. కాగా గురువారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని కలెక్టరేట్కు చేరుకున్న మున్సిపల్ కౌన్సిలర్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్కు సంతకాలతో కూడిన అవిశ్వాస తీర్మాణం ప్రతులను అందజేశారు. అయితే గత సంవత్సరం ఫిబ్రవరి నెలలో సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ పై 18 మంది కౌన్సిలర్లు తిరుగుబాటు చేశారు. కాగా అప్పటి ఆర్థిక మంత్రి హరీశ్ రావు కలుగజేసుకుని కౌన్సిలర్లను బుజ్జగించడంతో సద్దుమనిగింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో తిరిగి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటీల్లో అవిశ్వాసం పెట్టాలనే ఆలోచన శరవేగంగా పాకింది. సదాశివపేట మున్సిపల్ చైర్ పర్సన్ కౌన్సిలర్లకు అందుబాటులో ఉండకపోవడం, అంతా ఆమె కుమారుడు పెత్తనం చెలాయించడంతో కౌన్సిలర్లు అసంతృప్తితో 26వ వార్డు కౌన్సిలర్ అపర్ణ పాటిల్ ఆధ్వర్యంలో చైర్ పర్సన్ పై అవిశ్వాస తీర్మాణం పెడుతున్నామని ప్రకటించారు. అదే విధంగా ఏ వార్డులో కూడా అభివృద్ధి జరగకపోవడం, మున్సిపాలిటీకి పెద్ద ఎత్తున నిధులు వచ్చినా కూడా ఖర్చు చేయకుండా రూ.2 కోట్ల మైనస్లో ఉండటం వల్లే అవిశ్వాసం పెడుతున్నామని గురువారం సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ కు సంతకాలతో కూడిన పత్రాలను అందజేశారు. అదనపు కలెక్టర్ మాట్లాడు తు అవిశ్వాస తీర్మానం ప్రతులను కలెక్టర్ కు, రాష్ట్ర మున్సిపల్ శాఖకు పంపిస్తామని, అక్కడి నుంచి ఆదేశాలు రాగానే అవిశ్వాసంపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

# ఓటు హక్కు వినియోగంపై ఝరాసంగంలో ర్యాలీ




ఝరాసంగం,మేజర్ న్యూస్: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైందని అధికారులు వివరించారు.ఝరాసంగంలోని రెవెన్యూ, పంచాయతీరాజ్, మహత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం, ఇందిరా క్రాంతి పథకం, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మండల ప్రజాపరిషత్ కార్యాలయం నుండి గ్రామంలోని ప్రధాన కూడలి వరకు అధికారులు ఓటు హక్కు వినియోగంపై గురువారం ర్యాలీ నిర్వహించారు. ప్రజాస్వామ్యాన్ని ముందుకు నడిపించాలంటే ఓటు అత్యంత కీలకమైందని అందుకు అర్హులైన వారందరూ తమ పేరును నమోదు చేసుకోవాలని,ఓటర్ మహాశయులు ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజేందర్ రెడ్డి, డిటి యాసీన్, సూపరింటెండెంట్ మారుతి విట్టోభా, ఆర్ ఐ రామారావు, ఏపీవో రాజ్ కుమార్, ఏపిఎం బాలక్రిష్ణ, ఉపాధ్యాయులు రామ్ చందర్ తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాక మండల పరిధిలోని గ్రామాలలో పలు నూతన భావనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

## కాల్వల ద్వారా సాగు నీరు అందించేందుకు కృషి చేస్తా



దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక మండల పరిధిలోని వెంకటగిరి తండా, శిలాజీనగర్, అచ్చుమైపల్లి గ్రామాల్లో గ్రామ పంచాయతీ భవనాల ప్రారంభోత్సవం చేసిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాల్లన్న సాగర్ నుంచి చిన్న కాల్వల ద్వారా సాగు నీరు విడుదల చేయాలని కోరగా కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డు కుంటున్నరని తెలిపారు.గత బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వము వ్యవసాయదారులకు సాగు నీరు కోసం ప్రాజెక్టులు నిర్మిస్తే కనీసం రైతులకు సాగు నీరు అందించే స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం లేదన్నారు. దుబ్బాక నియోజక వర్గ రైతులకు కాల్వల ద్వారా సాగు నీరు అందించెందుకుకృషి చేస్తానని తెలిపారు. ఆయనతో ఎంపిపి కొత్త పుష్పలత కిషన్ రెడ్డి జెడ్పీటీసీ కాడతల రవిందర్ రెడ్డి ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కీ వెంకటయ్య బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భాణాల శ్రీనివాస్ స్థానిక,మండల ప్రజాప్రతినిధులు,మండల పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో భారత ఔషధ రంగం

## - గ్రాన్యూల్స్ ఇండియా చైర్మన్ డాక్టర్ కృష్ణ ప్రసాద్



హైదరాబాద్, 18 జనవరి 2024: భారతదేశ ఔషధ రంగం అభివృఎద్ధి పథంలో పయనిస్తుందని గ్రాన్యూల్స్ ఇండియా ఛైర్మన్, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృఎష్ణ ప్రసాద్ చిగురుపాటి తెలిపారు. భారతదేశ ఔషధ రంగం విస్తృఎతమైన జనరిక్ మందుల ఉత్పత్తితో 'ఫార్మసీ ఆఫ్ ది వరల్డ్' అనే బిరుదును పొందిందన్నారు. పరిశ్రమ ఇప్పుడు మార్పునకు సిద్ధంగా ఉందన్నారు. వినూత్న ఉత్పత్తులు, స్థిరమైన ఔషధాల తయారీకి ప్రపంచ కేంద్రంగా అభివృఎద్ధి చెందుతోందని పేర్కొన్నారు. దీనిని సాకారం చేసుకోవడానికి భారత ప్రభుత్వం కేంద్రీకృఎత వ్యూహాలను అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రోత్సాహకాలు, మద్దతు అందించే ఆవిష్కరణ జోన్‌లను సృఎష్టించడం, నైపుణ్యం, వనరులను కలపడానికి ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, అధునాతన ఔషధ పరిశోధన, అభివృఎద్ధికి నిధులను పెంచడం తదితర చేయాలన్నారు. ఆమోదాలను వేగవంతం చేయడానికి నియంత్రణ మార్గాలను క్రమబద్ధీకరించాలన్నారు. ఫార్మాస్యూటికల్ ఆవిష్కరణలో నైపుణ్యం కలిగిన శ్రామికశక్తిని అభివృఎద్ధి చేయడానికి విద్యా కార్యక్రమాలలో పెట్టుబడి పెట్టడం కూడా కీలకమన్నారు. ఇవన్నీ ఆర్ డీతో కూడిన భారతీయ ఔషధం రంగం కొత్త యుగానికి నాంది పలుకుతాయని పేర్కొన్నారు. స్థిరమైన తయారీలో భారతదేశ సామర్థ్యం అపారమైనదన్నారు. వాతావరణ మార్పులపై పోరాటానికి గణనీయంగా దోహదపడుతుందని తెలిపారు. తయారీ రంగం రాబోయే నాలుగైదు సంవత్సరాలలో జీడీపీకి 800 నుంచి 900 బిలియన్లను జోడిస్తుందని అంచనా వేస్తున్నామన్నారు. భారతదేశంలోని తయారీ రంగం విప్లవాత్మక మార్పుల అంచున ఉందన్నారు. అత్యాధునిక శాస్త్రం, సాంకేతికతతో స్థిరత్వాన్ని ఏకీకృఎతం చేస్తుందన్నారు. ప్రపంచ వాతావరణ సంక్షోభాన్ని పరిష్కరించడంలో ఈ విధానం కీలకమన్నారు. ప్రతిష్టాత్మకమైన పునరుత్పాదక ఇంధనం, గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులతో భారతదేశం స్థిరమైన ఉత్పత్తుల తయారీలో అగ్రగామిగా ఉండేందుకు సిద్ధమవుతోందని తెలిపారు. స్థిరమైన అభివృఎద్ధి, ఆర్థిక వృఎద్ధి, ఇంధన స్వాతంత్ర్యం, ప్రపంచ డీకార్బనైజేషన్‌లో అగ్రగామిగా ఉండటంతో దేశం పట్ల నిబద్ధతను ప్రదర్శిస్తుందన్నారు. పునరుత్పాదక శక్తిలో ఆవిష్కరణలు, ఎలక్ట్రోలైజర్, గ్రీన్ మాలిక్యూల్స్, బయోబేస్డ్ తయారీ, కార్బన్ క్యాప్చర్, యుటిలైజేషన్, స్టోరేజ్ (సీసీయూఎస్)లో పురోగతిని వేగవంతం చేయాల్సిన కొన్ని రంగాలు అన్నారు. సరైన విధానాలు, చొరవతో ఈ సామర్థ్యాలను వాస్తవికతలోకి మార్చవచ్చన్నారు. స్థిరమైన తయారీకి ప్రపంచ కేంద్రంగా దాని స్థానాన్ని సుస్థిరం చేస్తుందన్నారు.

# 22న అన్ని దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించాలి

## ఎండోమెంట్ కమిషనర్‌ను కోరిన విశ్వహిందూ పరిషత్

సోమాజిగూడ/మేజర్ న్యూస్: అయోధ్య శ్రీ రామ జన్మభూమి మందిర ప్రారంభం సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని దేవాలయాలలో ప్రత్యేక కార్యక్రమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించాలని విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేసింది. గురువారం దేవాదాయ శాఖ తెలంగాణ కమిషనర్ అనిల్ గారిని కలిసి విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర బృఎందం వినతి పత్రం సమర్పించింది. అయోధ్యలో భవ్యమైన రామ మందిరం ప్రారంభం... బాల రాముడి ప్రాణప్రతిష్ట చేస్తున్న శుభ సందర్భంగా.. రాష్ట్రంలోని ప్రతి మందిరం శుద్ధి చేసి, అందంగా ముస్తాబు చేయాలని వారు కోరారు. అయోధ్యలో బాలరాముడి ప్రాణప్రతిష్ట చేసే శుభ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాదం వితరణ చేయాలని, అదేవిధంగా దేవాలయ కేంద్రంగా ఎల్‌ఈడీలు ఏర్పాటు చేసి భక్తులకు సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఉదయం నుంచి రాత్ర వరకు దేవాలయాలు తెరిచి ఉంచి, సాయంత్రం సూర్యాస్తమయం తర్వాత భక్తిశ్రద్ధలతో దీపారాధన నిర్వహించాలని సూచించారు. మేరకు రాష్ట్రంలోని అన్ని దేవాలయాలకు ప్రత్యేకంగా సర్క్యులర్ జారీ చేయాలని వారు కమిషనర్ ను కోరారు. కమిషనర్ అనిల్ స్పందిస్తూ.. వెంటనే రాష్ట్ర దేవాదాయ మంత్రివర్యులకు సమాచారం చేరవేసి తగు నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర



కార్యదర్శి పండరీనాథ్ , ఉపాధ్యక్షులు జగదీశ్వర్ , ప్రచార ప్రముఖ్ శ్రీ పగుడాకుల బాలస్వామి , బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ శివ రాములు , బజరంగ్ దళ్ రాష్ట్ర కో- కన్వీనర్ జీవన్ పాల్గొన్నారు.

# రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం, తెలంగాణ రాష్ట్రం దశాబ్ది ఉత్సవాలు

## నూతన రాష్ట్ర కార్యవర్గ ప్రమాణ స్వీకారం, ఆంగ్ల నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం



సోమాజిగూడ/మేజర్ న్యూస్: రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం ఏర్పాటు చేసి 10 వసంతాలు పూర్తి అయిన శుభ తరుణంలో దశాబ్ది ఉత్సవ వేడుకల శమారంభం కార్యక్రమం రాష్ట్ర సంఘం అధ్వర్యంలో నిర్వహించబడుతుంది అని రాష్ట్ర అధ్యక్షులు పట్లోల్ల సంగమేశ్వర్ గారు మరియు రాష్ట్ర అధ్యక్షులు వెన్న ఈశ్వరప్ప గారు తెలిపారు. ఈ కార్యక్రమంతో పాటు రాష్ట్ర నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం మరియు ఆంగ్ల నూతన సంవత్సర డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ గారు మరియు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గారు, రాజ్యసభ సభ్యులు మరియు బీజేపీ జాతీయ ఓబీసీ మోర్చ అధ్యక్షులు డా. కె. లక్ష్మణ్ గారు, రాజ్యసభ సభ్యులు మరియు జాతీయ బీసీ అధ్యక్షులు అర్. కృఎష్ణయ్య గారు, సెంట్రల్ కమిటీ చైర్మన్ మరియు మాజీ ఉప లోకాయుక్త జస్టిస్ ఏమ్. శివ రత్నం గారు, జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు బి బి పాటిల్ గారు, మాజీ జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేష్ షెట్కర్ గారు, డైరెక్టర్ సాంస్కృఎతిక శాఖ, తెలంగాణ ప్రభుత్వం మామిడి హరికృఎష్ణ గారు మరియు ప్రొఫెసర్ కోదండరామ్ గారు మరియు తదితరులు హాజరవుతారని తెలిపారు. వీరశైవ లింగాయత్ లింగ బలిజ ఫైనాన్షియల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రతి కుటుంబానికి 25 లక్షలు 80% సబ్సిడీ తో రుణం మంజూరు చేయాలని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ పోస్టులు మరియు ఎండోమెంట్ డిపార్ట్మెంట్లలో వీరశైవ లింగాయత్ లింగ బలిజలకు స్థానం కల్పిస్తూ అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు అయ్యే విధంగా చొరవ తీసుకోవాలని, కేంద్ర ప్రభుత్వం వీరశైవ లింగాయత్ లింగ బలిజలను ఓబీసీ కేంద్ర జాబితాలో కలపడానికి ఒత్తిడి తీసుకొని రావాలని, కొకపేటలో భవనం త్వరగతిన పూర్తి చేసేలా చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ సభ్యులు శివప్పా, శెట్టి శివ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి దినేష్ పాటిల్, రాష్ట్ర కోశాధికారి కే. రచాప్పా, మహిళ అద్యక్ష్యులు శ్రావణ ప్రధాన కార్యదర్శి విద్యుత్ లత, ఆశ్వని, యువజన అభ్యషలు భరత్, (ప్రధాన కార్యదర్శి సోమేశ్వర్, రఘు, మహేశ్, పరమేశ్వర్ రాజశేఖర్, సోదరి శివ, సోమనిఖీ, ఉమ మహేశర మధుసుధన్ తదితరులు పాల్గొన్నారు

# చేనేత సంత..మగువ పులకింత !

## సత్యసాయిలో చేనేత .. పట్టు ఉత్పత్తుల ప్రదర్శన ప్రారంభించిన యువ నేపథ్య గాయనీ లక్ష్మీ గాయత్రీ



సోమాజిగూడ/మేజర్ న్యూస్: క్రాఫ్టు అండ్ వీవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ - గుజరాత్ నేతృఎత్వంలో శ్రీనగర్ కాలనీలోని శ్రీ సత్య సాయి నిగమాగమంలో ఏర్పాటైన హ్యాండ్ టూ హ్యాండ్ - సాంప్రదాయ చేనేత పట్టు ఉత్పత్తుల వస్త్ర ప్రదర్శన నేపథ్య గాయని, జీ సరిగమప ఫేమ్ లక్ష్మి గాయత్రి వేదాంతం గురువారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయ సంస్కృఎతి లో సిల్క్ హ్యాండ్ లూమ్ వస్త్రో ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందనీ, నేటికి వాటిపై వన్నె తగ్గలెదన్నారు. దేశంలో ని పలు నగరాల చేనేత కారులు ఒకే వేదికలో హ్యాండ్ లూమ్ వస్త్ర ఉత్పత్తులను అందుబాటులో ఉంచడం అభినందనీయమని ఆమె అన్నారు. నిర్వాహకులు జయెష్ మాట్లాడుతూ, ఈ నెల 24 వ తేది వరకు కొనసాగుతున్న ప్రదర్శన లో దేశం లోని 14 నగరాల నుండి చేనేత కారులు , చేతి పని బృఎందాలు తమ సిల్క్ హ్యాండ్ లూమ్ చీరలు, డ్రెస్ మెటీరియల్ వంటి 50 వేల రకాల వస్త్రో ఉత్పత్తులను అందుబాటులో ఉంచారని వివరించారు

## స్వచ్ఛ్ భారత్ అభియాన్‌లో భాగంగా

# ఆలయాల శుద్ధి

- అయోధ్యలో రామ మందిర నిర్మాణంతో దేశంలో పండుగ వాతావరణం
- పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం పదిలం
- బిజెపి రాష్ట్ర నాయకులు ప్రేమేందర్ రెడ్డి ,సామ రంగారెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా కేంద్ర పార్టీ పిలువు మేరకు డివిజన్ మరియు అసెంబ్లీ పరిధిలోని ఆలయాలలో శుద్ధి గురించి స్వచ్ భారత్ అభియాన్ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా హస్తినాపురం సెంట్రల్ లోని రామాలయానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని గుజ్జులా ప్రేమేందర్ రెడ్డి మరియు రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రపంచంలో దేవుడిని పూజించడం మొదటి పని ఐతే పరిసరాలను పరిశుభ్రం చేసుకోడం రెండవ పని అన్నారు .భవ్య రామ మందిర ప్రారంభోత్సవం ప్రధాని నరేంద్ర మోడీ ఘనంగా జరవుతునందుకు చాలా ఆనందంగా ఉందని దేశం గర్వించదగ్గ విషయం అని కొనియాడారు. అందులో భాగంగానే ఈ దేవాలయాన్ని శుద్ధి చేయడం జరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో దేశ ప్రగతి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టబోతున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నరేష్ యాదవ్ , రాజేంద్ర ప్రసాద్, అమరేందర్ రెడ్డి, మల్లేష్ గౌడ్,మాధవ రెడ్డి ,శేఖర్ గౌడ్,శ్రీనివాసరెడ్డి ,జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# హరినగర్‌లో అల్లర్లు దురదృష్టకరం

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్, హరినగర్‌లో సంక్రాంతి పండుగ రోజుల్లో జరిగిన అల్లర్లలో గాయపడిన బాధితులను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరామర్శించారు. జరిగిన అల్లర్లపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఇటువంటి సంఘటనలు జరగడం దురదృష్టకరమని మళ్లీ ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లింగాల ఐలయ్య, కూకట్‌పల్లి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు నాగుల సత్యం, హరినగర్ అధ్యక్షుడు నరసింహా, ఎస్ఐ హరీష్, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయానికి చేరుకున్న శ్రీరామరథం



చార్మినార్, మేజర్ న్యూస్: ఈనెల 16వ తారీఖున భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ముత్యాల తలంబ్రాలను తీసుకొని అయోధ్యలో22వ తారీఖున భవ్యమైన రామ మందిర ప్రతిష్టాపనకు ముత్యాల తలంబ్రాలను కానుకగా ఇవ్వాలని బిజెపి ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు సోదరులు భావించి కేంద్ర మంత్రివర్యులు బి ఎల్ వర్మ చేతుల మీదుగా భద్రాచలంలో ప్రారంభమైన ఈ రథయాత్ర ఖమ్మం మీదుగా యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఈరోజు ఉదయం చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి దర్శనం చేసుకుని ముచ్చింతల్ జీయర్ స్వామి ఆశ్రమంలో రామానుజ చిన్న జీయర్ స్వామి మంగళ శాసనాలు తీసుకొని అయోధ్యకు బయలుదేరి వెళ్లింది. ఈ కార్యక్రమంలో చార్మినార్ బిజెపి నాయకులు ఉమా మహేందర్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న రవి ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ అలిపి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాతబస్తీ టీడీపీ నేతల ఆధ్వర్యంలో ఎన్టీఆర్‌కు ఘన నివాళులు

చార్మినార్, మేజర్ న్యూస్: విశ్వవిఖ్యాత నటసార్వభౌమ పద్మశ్రీ నందమూరి తారరామారావు 28వ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ చాంద్రయంగుట్ట నియోజకవర్గ ఇంచార్జి నాగు నగేష్ ఆధ్వర్యంలో చాంద్రాయణగుట్ట చౌరస్తా, రక్షపురం కాలనీ, కుమార్ వాడి కాలనీ లో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించి ఘనంగా నివాళులుర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సమిఉద్దిన్ రఫీ, ఎన్.టీ.ఆర్ అభిమాన సంఘం నగర కార్యదర్శి శ్రావణ్ కుమార్, గాజుల వెంకట్ రమణ, వెంకట్ సాయి వరుణ్ యది లాల్, అజయ్, సత్య కృష్ణ, శంకర్ ముదిరాజ్ కిషన్ నాయక్, మని సాయి తదితరులు పాల్గొన్నారు




# భారతదేశ మొట్టమొదటి గ్లోబల్ ఇండిపెండెంట్ మోటార్స్ స్పోర్ట్ టీమ్

# ఇండే రేసింగ్‌ను ప్రారంభించిన కంకణాల స్పోర్ట్స్ గ్రూప్




హైదరాబాద్,మేజర్ న్యూస్ : భారతదేశంలో రేసులను పర్యవేక్షించడానికి ఎఫ్ ఐ ఎం ఈ -ఎక్స్ప్లోరర్ తో తొమ్మి దేళ్ల ప్రత్యేక భాగస్వామ్యంపై కంకణాల స్పోర్ట్స్ గ్రూప్ సంతకం చేశారు. సీజన్ కోసం ్రా రేసింగ్గా కొత్త జట్టును ప్రకటించారు. చరిత్రలో భారతదేశం యొక్క మొట్టమొదటి -లైసెన్స్ కలిగిన జట్టును గుర్తించడం, అంటే ఈ జట్టు అధికారికంగా గుర్తించబడిన ఏదైనా అంతర్జాతీయ పోటీలో పాల్గొనే మొదటి భారతీయ జట్టు అవుతుంది. ఫిబ్రవరి నుండి నవంబర్ వరకు జరిగే సీజన్ 2 యొక్క ప్రతి రౌండ్లో పాల్గొనేందుకు ్రా రేసింగ్ సిద్ధంగా ఉంది. జపాన్, నార్వే, ఫ్రాన్స్, స్విట్జర్లాండ్లలోని సవాలుతో కూడిన ట్రాక్లను అధిగమించి, భారతదేశానికి చేరుకోవడంతోముగుస్తుంది. కంకణాల స్పోర్ట్స్ గ్రూప్ మరియు ్రా రేసింగ్ వ్యవస్థాపకుడు అభిషేక్ రెడ్డి కంకణాల ఇలా అన్నారు: భా రతదేశంలో మోటార్స్పోర్ట్స్పై ఆసక్తి పెరుగుతున్నప్పటికీ, ఉత్సాహంగా ఉండేందుకు వీలు కల్పించే పోటీ దాయక స్వతంత్ర జట్టును మాత్రం మనం కోల్పోయాం. ్రా రేసింగ్ ప్రారంభంతో మేం రేస్ట్రాక్లో మాత్ర మే కాకుండా సుస్థిరత్వం, లింగ సమానత్వం, వినూత్నత స్ఫూర్తిని ప్రోత్సహించడంలో కూడా భారతీయ మోటార్ స్పోర్ట్ లలో కొత్త పుంతలు తొక్కాలని లక్ష్యంగా పెట్టుకున్నాం అని అన్నారు.

చర్లపల్లి రైల్వే టెర్మినల్ అభివృద్ధిలో భాగంగా రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోతున్న భూములు కోల్పోతున్న భూ యజమానులు, భవన యజమానులకు న్యాయం జరిగే విధంగా ఉన్నతాధికారులతో చర్చించి తప్పకుండా న్యాయం చేస్తానని మాట ఇచ్చారు ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ అధ్యక్షులు డి నాదం ఉప్పల అసెంబ్లీ మహిళా మోర్చాలి కోకన్వీనర్ నాగమణి , చర్లపల్లి డివిజన్ యువర్ మోర్చా అధ్యక్షులు వి రాంబాబు ,మహాలక్ష్మి నగర్ వాసులు శ్రీమన్నారాయణ ,, జాన్ , మురళీధర్ , శాస్త్రి , ఫణి గారు స్వామి అశోక్ ,డి శ్రీనివాస్ రెడ్డి విజయసింహారెడ్డి నీరజ , ఉమా , శారద సరిత , రేణుక , కాలనీ మెంబర్స్ పాల్గొన్నారు




## 'విరించి హాస్పిటల్'లో మూత్రపిండ మార్పిడి శస్త్రచికిత్స విజయవంతం

- థ్రోంబోటిక్ మైక్రో అంజియోపతితో ఎండ్ స్టేజ్ కిడ్నీ డిసీజ్ రోగికి మూత్రపిండ మార్పిడి
- దేశంలోని ఈ ప్రాంతంలో ఇది మొదటి కేసు
- సంక్లిష్టమైన మూత్రపిండ మార్పిడి కోసం 'ఏ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' గా గుర్తింపు



హైదరాబాద్, 18 జనవరి 2024: 'విరించి హాస్పిటల్' లో ఎండ్ స్టేజ్ కిడ్నీ డిసీజ్ రోగికి విజయవంతంగా మూత్రపిండ మార్పిడి శస్త్రచికిత్స జరిగింది. థ్రాంబోటిక్ మైక్రో అంజియోపతి (టీఎంఏ) సిండ్రోమ్‌తో బాధపడుతున్నఎండ్ స్టేజ్ రేనాల్ డిసీజ్ ఉన్న రోగికి ఈ శస్త్రచికిత్స చేశారు. దేశంలోని ఈ ప్రాంతంలో మొదటిసారి అతి తక్కువ ఖర్చుతో ఈ విధమైన ఆపరేషన్ పూర్తి అయ్యింది. ఏబీవో అననుకూలత కారణంగా ఈ కేసు చాలా సంక్లిష్టంగా మారింది. అయితే, నెఫ్రాలజీ విభాగం అధిపతి డాక్టర్ కేఎస్ నాయక్ నేతృత్వంలోని నిపుణులు సవాళ్లను అధిగమించి ఆపరేషన్ ను విజయవంతంగా పూర్తి చేశారు. రోగి డిశ్చార్జ్ కావాల్సి ఉంది. ఈ మేరకు బంజారాహిల్స్ లోని హాస్పిటల్ ఆవరణలో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విరించి హాస్పిటల్ నెఫ్రాలజీ టీమ్ హెడ్, డిపార్ట్మెంట్ ఆఫ్ నెఫ్రాలజీ డాక్టర్ కేఎస్ నాయక్, డాక్టర్ నవీన్ కుమార్ మట్టెవాడ,సీనియర్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ నవీన్ మెడి మీడియాతో మాట్లాడారు. ఆ వివరాలు వైద్యుల మాటల్లోనే.. 'థ్రోంబోటిక్ మైక్రో అంజియోపతి (టీఎంఏ) సిండ్రోమ్ వల్ల ఎర్ర రక్త కణాల తగ్గుతాయి. ధమనులలో రక్తం గడ్డకట్టడంతో అవయవ నష్టం జరుగుతుంది. కిడ్నీ దాత రక్తం, గ్రహీత రక్తం భిన్నంగా ఉన్నప్పుడు మార్పిడిని ఏబీవో ఇన్‌కంపాట్ అంటారు. రక్తంలో ఇటువంటి అననుకూలత ఉన్నప్పుడు మూత్రపిండాన్ని అమర్చడం సాధ్యం కాదు. ఇంకొకరి కిడ్నీ ని అమర్చుకోవాలి. వివిధ కారణాల వల్ల తలెత్తే సమస్యలను ముందుగా గ్రహించాలి. మార్పిడి తరువాత పునరావృతమయ్యే ప్రమాదాన్ని తగ్గించడానికి పరిశీలన చేయాలి.దాత, గ్రహీత మధ్య ఏబీవో అననుకూలత ఉన్న సందర్భాల్లో ఈ సమస్య అనేక రెట్లు పెరుగుతుంది. ఏబీవో అనుకూలత మూత్రపిండ మార్పిడిలో టీఎంఏ ప్రమాదంతో ముడిపడి ఉంటుంది. టీఎంఏ కారణంగా ఎండ్ స్టేజ్ రేనాల్ డిసీజ్ (ఈఎస్ఆర్డీ) కేసులలో ఈ ప్రమాదం చాలా ఎక్కువగా ఉంటుంది' అని చెప్పారు.'జార్ఖండ్ రాష్ట్రంలోని జమ్తారాకు చెందిన రమణ్ కుమార్ సింగ్ (37) మూత్రపిండ వ్యాధితో బాధపడుతున్నారు. ఆయనకు మూత్రపిండ మార్పిడి అవసరమైంది. దాత అయిన తన అక్క టింకు సింగ్ కిడ్నీ ఇవ్వడానికి ముందుకు వచ్చారు. బ్లడ్ గ్రూప్ సరిపోయే దాత లేకపోవడంతో ఆమె కిడ్నీని అమర్చాల్సి వచ్చింది. సంక్లిష్టమైన కేసులను నిర్వహించడంలో అనుభవం ఉన్నందున రోగిని ప్రత్యేకంగా విరించి ఆసుపత్రిలో చేర్చారు. మార్పిడి కోసం రోగితోనూ కుటుంబ సభ్యులతోనూ నెఫ్రాలజీ బృందం చర్చలు జరిపింది. సరైన ఫలితాల కోసం రోగి జన్యు, కాంప్లిమెంట్ యాంటీబాడీ విశ్లేషణలతో సహా సమగ్రమైన ప్రీ ట్రాన్స్‌ప్లాంట్ పరీక్ష చేయించుకున్నారు. రిటుక్సిమాబ్ అనే శక్తివంతమైన ఇమ్యునోసప్రెసివ్ డ్రగ్‌తో సహా తగిన ప్రీ ట్రాన్స్‌ప్లాంట్ మందులను తీసుకున్నారు. టీఎంఏ ప్రమాదాన్ని తగ్గించడానికి రక్తపోటు అదుపులో ఉంచి శస్త్రచికిత్స నిర్వహించాం' అని తెలిపారు.'మార్పిడి చేసిన కొన్ని గంటల్లోనే రోగి భాధను అనుభవించారు, ప్లాస్మా మార్పిడి, రిటుక్సిమాబ్ ద్వారా వెంటనే గుర్తించి చికిత్స చేశాం, రోగి చికిత్సకు ప్రతిస్పందించాడు, రెండు వారాలలో సాధారణ మూత్రపిండాల పనితీరుతో ఇంటికి డిశ్చార్జ్ కానున్నారు. విరించి హాస్పిటల్స్‌లో ఏబీవో అనుకూల మూత్రపిండ మార్పిడిలో టీఎంఏ నిర్వహణ,మూత్రపిండాల వ్యాధి చికిత్సలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది.పంచంలో ఇలాంటివి చాలా అరుదుగా ఉన్నందున ఈ కేసు ప్రత్యేకంగా గుర్తించదగినది. ఆపరేషన్ లో పాల్గొన్న వైద్య బృందం అంకితభావం, నైపుణ్యం హైలైట్ గా నిలిచింది. ప్లాస్మా ఎక్స్ఛేంజ్ సెషన్స్ తో పాటు రిటుక్సిమాబ్ ఔషధాన్ని వాడి పోస్ట్ ట్రాన్స్‌ప్లాంట్ నిర్వహణ ఖర్చును అదుపులో ఉంచి చికిత్సను ఇవ్వడం జరిగింది. ప్రపంచంలో ఇటువంటి కేసు యూకేలో నమోదైంది. దీనికి ఇకులిజూమాబ్ అనే ఔషధం వాడారు. ఇది చాలా ఖరీదైనది, ఇది భారతదేశంలో అందుబాటులో లేదు. ఈ ఔషధాన్ని జీవితాంతం క్రమం తప్పకుండా ఇవ్వాలి. ఇకులిజూమాబ్ చికిత్సకు మొదటి సంవత్సరంలో సుమారు 1.2 కోట్లు, రెండో సంవత్సరం మార్పిడి తరువాత సంవత్సరానికి సుమారు 75 లక్షలు ఖర్చు చేయాల్సి ఉంటుంది, ఆ విధమైన అత్యధిక ఖర్చును మన చికిత్సా విధానంతో నివారించగలిగాం' అని తెలిపారు.'నెఫ్రాలజీ బృందం అందించిన వైద్య సహకారం, సంరక్షణ వల్ల రోగి విజయవంతంగా కోలుకోవడానికి అవకాశం ఏర్పడింది. కిడ్నీ మార్పిడి తర్వాత మూత్రపిండ పనితీరు బాగా మెరుగుపడింది. ఈ విజయం స్ఫూర్తిదాయకమైన ఉదాహరణగా మాత్రమే కాకుండా, కిడ్నీ మార్పిడి రంగంలో ముఖ్యంగా టీఎంఏ ఉన్న రోగులలో ఏబీవో అననుకూల మార్పిడికి సంబంధించిన జ్ఞానాన్ని ఇచ్చేందుకు దోహదపడుతుంది. రమణ్ కుమార్ సింగ్ కోలుకున్నాక పుట్టినరోజును ఐసీయూలో జరుపుకున్నారు' అని వెల్లడించారు. (రోగి, ఆయన భార్య రాతపూర్వక అనుమతితో ఈ చిత్రం ధృవీకరించబడింది).

## ఊరి బయట నుండే రోడ్డు ఏర్పాటు చేయాలి



కొండపాక మేజర్ న్యూస్ : కొండపాక మండల పరిధిలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఔటర్ రింగ్ రోడ్డు నిర్మిస్తున్న సందర్భంగా బం దా రం దుద్దెడ గ్రామాలలో కొండపాక తహసిల్దార్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు మీా సందర్భంగా బం దా రం గ్రామంలో ఒక్క ఎకరం 11 గుంటలు రోడ్డు వెడల్పు తీసుకోవడం జరుగుతుందని అన్నారు ఊరులో నుండి రోడ్డు నిర్మిస్తే పేదలకు సంబంధించిన దాదాపు 100 ఇల్లు రోడ్డు వెడల్పులో కోల్పోతున్నందువల్ల ఊరు బయట నుండి బైపాస్ రోడ్డు వేయాలని గ్రామ ప్రజలు తాసిల్దార్ కు విన్నవించుకున్నారు దుద్దెడలో పొలాల మధ్య నుండి నూతనంగా రోడ్లు వేయకుండా గతంలో ఉన్న పాత రోడ్డు వెంబడి మాత్రమే రింగ్ రోడ్డు వెడల్పు చేయాలని రైతులు తెలిపారు అదే విధంగా దుద్దెడ గ్రామంలో బైపాస్ రోడ్డు కాకుండా గతంలో ఉన్న పాత రోడ్డు మాదిరిగానే రింగ్ రోడ్డు నిర్మించాలని గ్రామ ప్రజలందరూ తీర్మానం చేసి తహసిల్దార్ కు అందజేశారు దుద్దెడలో నూతనంగా రోడ్డు ఏర్పాటు చేయడానికి తొమ్మిది ఎకరాల స్థలాన్ని స్వీకరించినట్లు తాసిల్దార్ తెలిపారు గ్రామస్తులు స్థల సేకరణ ఆపివేయాలని పట్టు పట్టారు ఇట్టి విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తారని తహసిల్దార్ శ్రీనివాస్ తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు గజ్వేల్ రజిత సంబంధిత ఏ ఈ తహసిల్దార్ దుద్దెడ గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు సిబ్బంది గ్రామ ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు

## మీ కుటుంబానికి మే మంతా అండగా ఉంటాం

మీ కుటుంబానికి మె మంతా అండగా ఉంటాం

### ఉపసర్పంచ్ లింగాల ముత్యం



జగదేవపూర్,మేజర్ న్యూస్ : మీా కుంబానికి మే మంతా అండగా ఉంటామని మాందాపూర్ ఉపసర్పంచ్ లింగాల ముత్యం అన్నారు. ఈ సందర్భంగా జగదేవపూర్ మండలంలోని మాందాపూర్ గ్రామానికి చెందిన లింగాల కనకయ్య 40 గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతు కొన్ని రోజుల క్రితం మరణించిన తెలిసిందే కాగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. అనంతరం వారికి మీాకు మేమున్నమని భరోసానిచ్చరు. మృతుని కుటుంబాన్ని పరామర్శించి 50 ఐల ల బియ్యం అందజేసిన గ్రామ ఉపసర్పంచ్ లింగాల ముత్యం, ఈ కార్యక్రమంలో. కొలకడి లింగాల కనకయ్య. లింగాల చంద్రయ్య. సురేష్.గణేష్.ఐదయ్య. శ్రీను. కనుకయ్య.కర్ణాకర్.శ్రీనివాస్.నీలా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంసి కార్యాలయానికి సీఎం చిత్రపటం బహుకరణ



చిన్నకోదూర్, మేజర్ న్యూస్ : సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని గురువారం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి కనకరాజు,మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ ముదిరాజ్ బహుకరించారు.సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ సూపర్వైజర్ అన్నపూర్ణ కు అందజేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటం అధికారులు తప్పకుండా ఏర్పాటు చేయాలని కోరారు.

## ప్రతి హిందువు ఇంటిపై కాషాయ జెండాను ఎగరేయాలి

– బీజేపీ రాష్ట్ర నాయకులు పులిమామిడీ రాజు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : ఐదు వందల సంవత్సరాలనుండి హిందువుల కళగా మిగిలిపోయిన అయోధ్య రామమందిర నిర్మాణం యావత్ భారతదేశ హిందూబంధువు దాతల సహకారంతో పూర్తయి గౌరవ భారత ప్రధాని నరేంద్రమోదీ గారి చేతుల మీదుగా ఈ నెల 22న శ్రీ రామచంద్రులవారి విగ్రహ ప్రాణప్రతిష్టకు సిద్ధమవుతున్నవేల ప్రతి ఒక్క హిందువు తమ తమ ఇంటిపై హిందువుల ఐక్యతను చాటే విధంగా శ్రీ రాములవారి చిత్రంతో కూడిన జెండా ఎగురావేయాలని సంకల్పించి సదాశివపేట పట్టణ వ్యాప్తంగా పంపిణీ చేయడానికి తన సొంత నిధులతో జెండాలను అందజేసిన బీజేపీ సంగారెడ్డి నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జి పీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ పులిమామిడి రాజన్నగారు. ఈ జెండాలను పీఎంఆర్ యువసేన సభ్యులు అందజేయనున్నట్లు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాగం అనిల్, గుణాకర్, మునిపల్లి రమేష్, విష్ణు, అశోక్ స్వామి, ఆనంద్, సాయి, హరీష్, తాలెల్మా రాము, సోమశంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించిన నియోజకవర్గ ఇంచార్జ్ కరికే సత్యనారాయణ



పఠాన్ చెరువు సూర్య మేజర్ న్యూస్ : మహనీయులు ఎన్టీఆర్ 28 వర్ధంతి ని పురస్కరించుకుని పఠాన్ చెరువు టిడిపినియోజకవర్గ ఇంచార్జి కరికే సత్యనారాయణ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో అన్ని డివిజన్ లలో,అన్ని మండలాల్లో ఎన్టీఆర్ విగ్రహాలకు,చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముక్యంగా 112 డివిజన్ రామచంద్రపురం లో,111 డివిజన్ బారతినగర్ లో,అమిన్



పూర్ మున్సిపాలిటీ లోపటాన్ చేరు డివిజన్113 లో ,గుమ్మడిదల లో,తెల్లాపూర్ లో నియోజకవర్గ టిడిపి ఇంచార్జి కరికే సత్యనారాయణ ఆధ్వర్యంలోఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా అర్పించారు,తదనంతరం ఈ.ఎస్.ఐ, గవర్నమెంట్ హాస్పిటల్ ల్ల లో సూమారు 2500 మందికి పండ్ల పంపిణీ చేశారు.500 మందికి అన్నదానం మరియు సూమారు 100 మందికి బట్టల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నియోజకవర్గ టిడిపి ఇంచార్జి కరికే సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్టీఆర్ మహనీయులు అని పార్టీ స్థాపించిన 9 నెలల లో నే తెలుగుదేశం పార్టీ ని అధికారంలోకి తీసుకువచ్చి పేద,బడుగు, బలహీన వర్గాల కుఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన ఘనత ఎన్టీఆర్ అని తెలిపారు,పటేల్,పట్వారీ వ్యవస్థను రూపుమాపి బలహీన వర్గాలకు రాజకీయంగా,ఆర్థికంగా పైకి తీసుకువచ్చిన నాయకులు ఎన్టీఆర్ అని ఈ సందర్భంగా కొనియాడారు.ఈ కార్యక్రమంలో 112 డివిజన్ రామచంద్రాపురంలో నియోజకవర్గ టిడిపి ఇంచార్జి కరికే సత్యనారాయణ గారి తో పాటు సాయన్న చారి,రామచందర్ యాదవ్,అశోక్ కూమార్ శ్రీనివాస్,యండి రఫిక్, యండి అంజాద్,నజీర్, కలీల్,రాములు,కృష్ణ,యాదయ్య, వెంకటేశం,రాజు,111 డివిజన్ బారతినగర్ డివిజన్ నియోజకవర్గ ఇంచార్జి కరికే సత్యనారాయణ గారి తో పాటు రామచందర్ యాదవ్, అశోక్ కుమార్,ఆకుల కృష్ణ గౌడ్,వీరభద్రరావు,చలపతి రావు,రాజశేఖర్ రెడ్డి,నజీర్,నహీం,అమినూర్ మున్సిపాలిటీ లో నియోజకవర్గ ఇంచార్జి కరికే సత్యనారాయణ గారు,సాంబశివరావు, మల్లేశం, దుర్గారావు,ప్రసాద్ రావు,రమేష్,కోటేశ్వర రావు,పఠాన్ చేరు డివిజన్113 లో సుదర్శన్,అంజయ్య,రాములు,పాపారావు, పాండు,గుమ్మడి దలలో శ్రావణ్ రెడ్డి,రామారావు, కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి,తెల్లాపూర్ లో రాజ్ కూమార్,రాములు,గోపాల్,శ్రీనివాస్, కృష్ణ గార్లు తదితరులు పాల్గొన్నారు.

## సదాశివపేట మైనారిటీ బాలుర పాఠశాల – కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానం



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా సదాశివపేట మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ రాకేష్ పులి తెలిపిన వివరాల ప్రకారం 18/01/2024 నుండి అర్హులైన విద్యార్థుల నుంచి పాఠశాల మరియు కళాశాలలో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. 2024–2025 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతిలో మైనారిటీ 60 సీట్లు, నాన్ మైనారిటీ 20 సీట్లు మరియు 6వ తరగతిలో 10, 7వ తరగతిలో 08, 8వ తరగతిలో 05 మైనారిటీ సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయని, ఇంటర్ మొదటి సంవత్సరం కొరకు ఎం.పి.సి, బై.పి.సి గ్రూపులు ఉన్నాయన్నారు. ఫస్ట్ ఇయర్ లో మొత్తం 40 సీట్లు దాంట్లో 30 మైనారిటీ,10 నాన్ మైనారిటీ సీట్లకు నేటి నుండి అడ్మిషన్లు తీసుకుంటున్నట్లు తెలిపారు. దరఖాస్తుదారులు వ్యక్తిగతంగా స్కూల్లో గానీ లేదా ఆన్లైన్లో గాని అప్లై చేసుకోవచ్చు అన్నారు. చివరి తేదీ : ఫిబ్రవరి 06–2024 కావాల్సిన పత్రాలు : 1.ఆధార్ జీరాక్స్ 2. రెండు ఫోటోలు 3. నాన్ మైనారిటీ కి ఆదాయ–కుల–లోకల్ 4. ఫోన్ నెంబర్. మరిన్ని వివరాలకు మొబైల్ నెంబర్ బాలుర పాఠశాల: 7331170819 / 8639993967. లో సంప్రదించాలని కోరారు.

## ఎన్టీ రామారావు 28వ వర్ధంతి నిర్వహించిన అభిమానులు



దుబ్బాక సూర్య మేజర్ న్యూస్. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు28వ వర్ధంతి సందర్భంగా దుబ్బాక నియోజకవర్గం లోని భూంపల్లి అక్బర్ పేట మండలంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంటు అధికార ప్రతినిధి ఆకుల రాములు భూంపల్లి మండల అధ్యక్షులు జీడిపల్లి లింగం ఉపాధ్యక్షులు అంజా గౌడ్ దుబ్బాక నగర పంచాయతీ అధ్యక్షులు రేఖంరవీందర్ దుబ్బాక మండల అధ్యక్షులు రాగుల శంకర్ గౌడ్ ఎన్టీఆర్ వీరాభిమాని దుంపలపల్లి కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.